


ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీలు : 8

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 ప్రజా జ్యోతి**



2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు (ఎం పి టి సి, జెడ్ పి టి సి) నేపథ్యంలో ప్రతి సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించు సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు

## ఆర్ కే-7 గనిలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్ సిఎంఎల్ యు), సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల ,4,అక్టోబర్ (ప్రజాజ్యోతి)**



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్ కే-7 గనిలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్ సిఎంఎల్ యు), ఐఎన్టీయూసీ గని పిట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా, ముమ్మరం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు మరియు శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్రావు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో ఆర్ కే -7 గని కార్మికులు భారీ సంఖ్యలో, ఎంతో ఉత్సాహంగా సభ్యత్వం నమోదు చేయడం విశేషం. యూనియన్ కేటాయించిన స్కానర్ ద్వారా సభ్యత్వ రుసుము చెల్లిస్తూ స్వచ్ఛందంగా సభ్యులుగా చేరారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, లాభాల వాటా, పి ఎల్ ఆర్ (దీపావళి ) బోనస్ అధికంగా పొందడంలో ప్రధాన పాత్ర వహించిన సెక్రెటరీ జనరల్, ఐఎన్టీయూసీబీ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కు ఈ సందర్భంగా కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ, పిట్ కమిటీ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, అశోక్, వెంకటేశ్వర్లు, అన్ని షిఫ్టుల కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ - 2025 ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని, 24%ఇ%7 సహాయక కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సహాయక కేంద్రం నంబర్ లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా దుర్గామాతకు శోభాయాత్ర

**తాండూర్ అక్టోబర్ 4 ప్రజాజ్యోతి**



తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా పదకొండు రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి,విగ్రహాన్ని శనివారం రాత్రి నిమజ్జనం చేశారు. తాండూరు కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శోభాయాత్ర నిర్వహించి చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు దుర్గమాత, విగ్రహాన్ని అందంగా అలంకరించి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు నృత్యాలు చేశారు. తాండూరు గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగింపుతో కొత్తపల్లి ప్రధాన వీదుల గుండా భాజ భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించి గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. .

## కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో సన్నాహక సమావేశం



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్య ధిక జడ్పీటీసీ, యంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుదని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ధీమావ్యక్తం చేశారు. శనివారం తనక్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండలాల ము ఖ్యనాయకులు కార్యకర్తలతో విడివిడిగా సమావేశమయ్యా రు. బేల, భోరజ్, జైనథ్ మండ ల నాయకులతో భేటీలో పలు అంశాలపై చర్చించారు. పోటీకి సిద్ధంగా ఉండే ఆశావహులు వారికి ఆయా ప్రాంతాలలో ఉ న్న బలాబలాలపై సమీక్షజరి పారు. జడ్పీటీసీ, యంపీటీసీ లలో ప్రతీ స్థానం నుండి కొంద రి ఆశావహుల పేర్లు పరిశీలన లోకి తీసుకుని అధిష్టానం సూ చనలతో తుది జాబితా ఖరా రు చేస్తామన్నారు. గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులకు తప్పకుండా తుదిజాబితాలో చోటు దక్కు తుందన్నారు. ఎవరికి టికెట్ ల భించినా అంతా కలిసిస్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప ని చేస్తామని తెలిపారు. ఆకా ర్యక్రమంలో ఆదిలాబాద్ ని యోజకవర్గంలోని బేల,జైనథ్, భోరజ్ మండలాలకు చెందిన ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంగిడి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**ఆదిలాబాద్ టౌన్ అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి )**

అదిలాబాద్ జిల్లా బేల మండలం పాత సాంగిడి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థినిలు బంతిపూ లతో బతుకమ్మలను తయారుచేసి ఒక దగ్గర బతుకమ్మలను పెట్టి పాటలతో నృత్యాలను చేశారు. విద్యార్థినిలు ఎంత ఉ త్సాహంగా బతుకమ్మ పాటలను పాడారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ అశోక్, ఉపాధ్యాయులు ఎస్ సంతోష్, పి.నారాయణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ లో ఆదివాసిల ర్యాలీ వాయిదా




**ఇచ్చోడ, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)** లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాం డ్ చేస్తూ ఈ నెల 6 న ఇచ్చోడ లో నిర్వహించ తలపెట్టిన ర్యా లీ వాయిదా వేసినట్లు గోండ్వా నా పంచాయతీ మేడిగూడ రా యి సెంటర్ సార్ మేడి మెస్రం శంబు తెలిపారు. అని వార్య కారణాల వల్ల తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి ర్యాలీ తేదీ ని త్వర లో నే ప్రకటిస్తామని తెలిపారు.

## గెలుపు గుర్రాల కె టిక్కెట్లు మండలానికి ముగ్గురు చొప్పున పేర్లు

**అధిష్టానానికి జెడ్పిటిసిల జాబితా రెడీ**

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**



**ఖానాపూర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి )**

త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధుల ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలకు జరగనున్నందున అభ్యర్థుల కసరత్తు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రారంభించారు గతవారంగా నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు సమావేశాలు ఇప్పటికే ముగించేశారు శనివారం ఉదయం ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ పెంబి కడెం దస్తురాబాద్ చెందిన ముఖ్య కార్యకర్తలని ఒక్కొక్క మండలం చొప్పున ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు జడ్పిటిసి కి పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులుగా స్వీకరించి జాబితాలను అధిష్టానానికి అప్పగించేందుకు రెడీ చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన ఆయా రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థులను సిద్ధం చేసుకోవాలని తుది నిర్ణయం జడ్పిటిసి లకు అధిష్టానమే వయస్తుందని ఈ మేరకు అభ్యర్థులు కట్టుబడి ఉండి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని గ్రూపులు సృష్టించినట్లయితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బొజ్జొపటేల్ హెచ్చరించారు ఇదే ధార్మిల అన్ని మండలాలకు చెందిన ఎంపిటిసి స్థానాల్లో గల అభ్యర్థుల దరఖాస్తులను సైతం తీసుకున్నారు

## నష్ట పోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్



**ఆదిలాబాద్ టౌన్ అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా లో ఇటీవలే కురిసిన భారీ వర్షలకు పంట నష్టపోయిన రైతులను కలెక్టర్ రాజర్షి షా శనివారం జైనథ్ మండలం పెండల్ వాడ, సాంగ్వి గ్రామాలలో పంట పొలలను ఏఈ పూజ, ఏఈఓ సుజాత, ఆర్ ఐ ఉల్లస్ తో పరిశీలించారు . సొయా 40 శాతం, పత్తి 25 శాతం డామేజ్ అయిందని ఏవో,రైతులు కలెక్టర్ కు వెల్లడించారు . కలెక్టర్ రాజశ్రీ షా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులు దిగులు పడద్దని ప్రభుత్వానికి నివేదిక పంపించి రైతులకు నష్టపరిహారం అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోగుల్ రవీందర్, నిమ్మల నరేంద్ర రెడ్డి, అంచేట్టి సురేష్, బొంత సాయి పాల్గొన్నారు.

## పాతా తర్లపాడులో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**ఖానాపూర్ అక్టోబర్ 4( ప్రజా జ్యోతి )** ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడు గ్రామంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు హైందవ సంస్కృతి సాంప్రదాయాల పాటు దేశభక్తిని పెంపొందించేలా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు వ్యవహరించాలని వక్తలు శనివారం కోరారు ఈ సందర్భంగా కు గ్రామమైన పాత తర్లపాడు లో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆదిమల్లారెడ్డి సాయన్న రాకేష్ భీమన్న రవి మోహన్ కిరణ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మీ బాంచాన్ పించన్ ఇప్పించండయ్యా

రెండు సంవత్సరాలుగా పెన్షన్ రావడం లేదని తీవ్ర ఆవేదన

**ఆసిఫాబాద్, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**



ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు సునార్కర్ లింగయ్య వికలాంగుల పెన్షన్ రావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసాడు.ఒకే ఆధార్ కార్డ్ మీద రెండు యుఐడిలు నమోదు కావడంతో మీసేవ లో స్లాట్ బుక్ కావడం లేదని వాపోయారు. రెండు సంవత్సరాల నుండి ఆఫీసుల చుట్టూ పక్కల తిరిగిన కాళ్ళు అరిగేలా కార్యాలయాల చుట్టూ ఉన్న అదికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు పెన్షన్ వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని దివ్యాంగుడు అధికారులను ఈ సందర్భంగా దండం పెట్టి వేడుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి రిటైర్డ్ ఉద్యోగులు

**కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు**

**కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల ముం గిట కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యం గా ప్రభుత్వ శాఖలలో పని చే సి రిటైర్డ్ అయిన అధికారులు, ఉద్యోగులు కాంగ్రెస్ వైపు ఆకర్షి తులవుతున్నారు. ఇప్పటికే కొందరు అధికారులు పార్టీలో చేరగా తాజాగా శనివారం బే ల, జైనథ్, సాత్నాల, భోరజ్ మండలాలకు చెందిన మాజీ డీసీపీ మడావి బాపూరావు, ఐస్పై ఆత్రం దేవరావు, ఏఎస్పై కోవా పొచ్చిరాం, హెడ్ కానిస్టే బుల్ మెస్రం సురేష్, ఉపాధ్యా యులు పూసం ఆనంద్ రావు, మడావి శ్యాంరావు, కోవా గోవ ర్ధన్ , మడావి నాందేవ్, మాజీ మేనేజర్ కౌసింగే యాదవరావు కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో కాంగ్రెస్ కండు వాలు కప్పుకున్నారు. అనంత రం సాత్నాల మండలానికి చెం దిన పలు



గ్రామాల ప్రజలు కం ది శ్రీనివాస రెడ్డి సమక్షంలో పా ర్టీలో చేరారు. స్థానిక ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా అంతా క లసి ముందుకు సాగుతామని అన్నారు.

# సూర్జాపూర్‌లో ప్రారంభమైన లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు





**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )**

పవిత్ర ఉత్తరవాహిని గోదావరి పరివాహక ప్రాంతా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవ స్థాన బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం నుండి ప్రారం భమయ్యాయి అక్టోబర్ 3 ప్రారంభమై 9 వరకు ఆలయంలో ప్రత్యేక పూజ హోమ జప కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు కోటపల్లి ఆచార్య హనీష్ సహాఅర్చకులు కోటపల్లి నితీష్ ఆచార్య లు తెలిపారు ఈ కార్యక్రమాలు యజ్ఞచార్యులు చక్రపాణి నరసింహా మూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు ఆలయ కమిటీ ప్రకటనలో తెలిపింది శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం తో పాటు మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు వందలాదిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు ప్రతి ఏటా విజయదశమి అనంతరం ఐదు రోజులపాటు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు జరిపి ఐదవ రోజు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఈనెల 7వ తేదీన జాతర రథోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు అత్యంత మహిమాన్వితమైన స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి పురాతన సూర్జా పూర్ ఆలయ కార్యక్రమాలకు ప్రత్యేకంగా భక్తులు ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ జిల్లా లతోపాటు మహారాష్ట్ర నుంచి భక్తులు చేరుకొని తమ మొక్కుబడులు తీర్చుకుంటారు

## మస్కాపూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ

**ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం లోని మస్కాపూర్ గ్రామంలో శనివారం సద్దుల బతుకమ్మను మహిళలు, యువతులు, చిన్నారులు ఘనంగా నిర్వహించారు. పేర్చిన బతుకమ్మలను అందంగా తయారుచేసి, ప్రకృతిని పూజిస్తూ బాజా, భజంత్రీలతో, డిజే చప్పుళ్ల నడుమ కోలహాలంతో నృత్యాలతో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రకృతి ప్రసాదించిన పూలతో అలంకరించిన బతుకమ్మలతో సందడిగా ఆడి పాడి, కలిసి మెలసి ఉంటామని, బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రం కల్చర్ లో భాగమని,ప్రతి యేడు బతుకమ్మ పండుగను ఊరందరం నిర్వహిస్తూ, సందడిగా పాల్గొంటామని, గ్రామ సమీపంలోని వాగులో బతుకమ్మలని



నిమజ్జనం చేస్తామని గ్రామ పెద్దలు, ప్రజలు, యువత తెలిపారు.

## గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి రద్దు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల నేప థ్యంలో ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్ర మం ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజశిస ఒక ప్రకటనలో తెలి పారు.రానున్న 2వ ఆర్డినరీ గ్రా మ పంచాయతీ ఎన్నికలు 20 25, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, వార్డు సభ్యుల ఎన్ని కల నేపథ్యంలో ఎన్నికల నియ మావళి (మాడల్ కోడ్ ఆఫ్ కం డక్ట్) అమలులో ఉందనీ ఈ నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మం తాత్కాలికంగా రద్దు చే యబడిందని జిల్లా కలెక్టర్ రా జర్షి షా ఒక ప్రకటనలో తెలి పారు. వచ్చే సోమవారం ప్రజా వాణి ఉండదని, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూ డదని కోరారు.

## మావలలో ఘణంగా శారదా దేవి నిమజ్జనోత్సవం

పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





**మావల, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**

శారదా దేవీ నవరాత్రుల సంద ర్భంగా మావలలో నవశక్తి శార దాదేవి మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శారదాదేవి మండ పంలో తెలంగాణ కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సం దర్భంగా మండపం నిర్వా హ కులు శ్రీకాంత్ రెడ్డిని శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం దేవి విగ్రహాన్ని డిజే చప్పుల్లా నడుమ ఘనంగా ని మజ్జన ఊరేగింపు శోభయాత్ర ను నిర్వహించారు. ఆ అమ్మ వారి కృప కటాక్షలతో ప్రజలం తాసుఖ సంతోషాలతో ఉండి, ప్రజలంతా ఆనందమైన జీవ నాన్ని గడపాలని కోరుకున్నట్టు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శ్రీకాం త్ రెడ్డి వెంట మాజీ వైస్ ఎంపీ పీ అట్లగోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అఫ్సర్ ఖాన్, అ బ్దుల్, దేవి మండల అధ్యక్షులు మెట్టు భూమన్న , కాడే భూమ న్న ,రాజేశ్వర్ , గంగయ్య, ర మాకాంత్, మోహన్, హరీష్, లక్ష్మణ్ , వంశిక్రిష్ణ, మోహన్, దినేష్ , గిరీష్, ఉమేష్ తదిత రులు ఉన్నారు.

# ఆ తండ్రి కళ్ళలో ఆనందం
# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగి కూతురికి ఎంబిబిఎస్‌లో సీటు

**బోథ్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)**
బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన మార రవి కాంత్ రెడ్డి అపర్ణ దంపతుల కుమార్తెవెన్నెల రెడ్డి ఇటీవల విడుదల చేసిన వైద్య ఫలితాలలో ఎంబిబిఎస్ సీటును సాధించారు. ఈ సందర్భంగా మా రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ తన కూతురికి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ మహేశ్వరంలో ఎంబిబిఎస్ లో సీటు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే అటు బోథ్ ఇచ్చోడ మండలంలోని పలువురు తన కూతురు వెన్నెల రెడ్డి కి అభినందనలు తెలపడం అర్శించేదగ్గ విషయమని పేర్కొన్నారు. ముఖ్యంగా తాను ఇచ్చోడ మండల కేంద్రంలో గల ఓ ప్రైవేట్ పాఠశాలలో 13 సంవత్సరాలు ఇంగ్లీష్ టీచర్ గా అనంతరం గత 8 సంవత్సరాలుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగి గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల నుండి మొట్టమొదటిసారి తన కూతురి కే ఎంబిబిఎస్ లో సీటు సాధించడం చాలా గర్వకారణంగా ఉందని తెలిపారు. తాను 33 సంవత్సరాల క్రితం డాక్టర్ గా కలలు కన్న తనకు అప్పుడు సాధ్యం కాకపోయినా.తన కూతురు ఎంబిబిఎస్ లో సీటు సంపాదించి తన కలను నెరవేర్చిందని రవి కాంత్ రెడ్డి ఆనందం






వ్యక్తం చేశాడు. ప్రతి ఒక్క బిడ్డ కొంతవరకైనా కష్టపడి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి ప్రయత్నించాలని తెలిపారు. తన కూతురి విజయంలో తమ ప్రోత్సాహంతో పాటు ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని తెలిపారు. ఆమె ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

# ఇద్దరు రాయితీ బియ్యం తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్.. రిమాండ్

ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్
3.2 క్వింటల్ల రాయితీబియ్యం, రెండు స్కూటీలు స్వాధీనం
ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
ప్రభుత్వ బియ్యాన్ని అమ్మినా, అక్రమంగా కొనుగోలు చేసినా చట్ట ప్రకారం నేరం
ప్రభుత్వ బియ్యాన్ని నిబంధన లకు విరుద్ధంగా సేకరిస్తున్న వా రిపై దర్యాప్తు కొనసాగింపు






**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**
నిందితులు ఆదిలాబాద్ లోని చిలుకూరి లక్ష్మి నగర్ కు చెంది న షేక్ ఫైసన్, ఖిల్లా. అబ్దుల్ స త్తార్ లు ఆదిలాబాద్ పట్టణం లో శనివారం ప్రభుత్వం పంపి ణీ చేసే రాయితీ బియ్యం తర లిస్తున్న ఈ ఇద్దరిని పట్టుకొని, అరెస్టు చేసి, రిమాండ్ కు తర లించడం జరిగిందని ఆదిలాబా ద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిం దని ఆదిలాబాద్ వన్ టౌన్ సి ఐ బి సునీల్ కుమార్ తెలిపా రు. స్థానిక ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బొక్కల గూడా లో పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నార ని సమాచారం మేరకు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు షేక్ ఫైజన్, అబ్దుల్ సత్తార్ అనే వ్య క్తులు అక్రమంగా రాయితీ బి య్యాన్ని ప్రజల వద్ద కొనుగోలు చేసి తరలిస్తుండగా 3.2 క్విం టాల్లు స్వాధీనం చేసుకొని వా రిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేయడం జరిగిందని తెలి పారు. వారి వద్ద నుండి రెండు స్కూటీలు స్వాధీనం చేసుకోవ దం జరిగిందన్నారు. ప్రజలు, రేషన్ డీలర్లు అక్రమంగా రాయి తీ బియ్యాన్ని దుర్వినియోగం చేసినా అధిక ధరలకు అమ్మి నా వారిపై చట్ట ప్రకారం చర్య లు తీసుకోబడతాయని తెలి పారు. ప్రజలు తరచూ రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చే స్తే రేషన్ కార్డు రద్దు చేసే విధం గా చర్యలు తీసుకోబడతాయ న్నారు. అదేవిధంగా ప్రజల వ ద్ద అధిక ధరలకు అమ్ముకోవ డానికి రేషన్ బియ్యాన్ని జమ చేసే వ్యక్తులపై దర్యాప్తు కొన సాగుతుందని,పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకోబ డతాయని హెచ్చరించారు. ఈ శనివారం వారిద్దరిని న్యాయ స్థానం ఆదేశాల మేరకు రిమాం డ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమ్య, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే కఠిన చర్యలు

మల్టీ మార్కెట్ పేరిట మోసం
ముగ్గురిపై కేసు నమోదు
ఆదిలాబాద్ టూటౌన్ సీఐ నాగరాజు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)** ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే కఠిన చర్యలు తప్ప వని టూటౌన్ సీఐ నాగరాజు హెచ్చరించారు. మల్టీ మార్కెట్ పేరిట మోసం చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ట్లు తెలిపారు. శనివారం టూ టౌన్‌లో వివరాలను వెల్లడించా రు. సింగాపూర్, పంజాబ్ రా ష్ట్రంలో ఆరోగ్యానికి సంబం ధించిన ప్యాకెట్లను తయారు చేసి జిల్లాలో విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఔషధ ఉత్ప త్తులు వినియోగిస్తే అన్నిరకాల రోగాలకు పనిచేస్తుందని ప్రజల ను నమ్మబలుకుతున్నారని తె లిపారు. ఆదిలాబాద్ పట్టణం లో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తు లను అదుపులోకి తీసుకొని వి చారిస్తే వ్యవహారం బయట ప డిందన్నారు. జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న నార్నూర్‌కు చెందిన మహేందర్, తాంసి మండలం లోని బండల్‌నాగాపూర్‌కు చెం దిన రాకేష్‌లు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరిద్దరు ఆసిఫాబా ద్ జిల్లాకు చెందిన ముకుంద్ రావు వద్ద వీటిని కొనుగోలు చే సినట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి 5 ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివ రించారు. కాగా ఆ ప్యాకెట్లపై ఎంఆర్‌పీ ధర, గుర్తింపు లేబల్, తయారీ తేది, గడువు తదితర వి లేవని అన్నారు. ఒక్కో ప్యా కెట్‌ను రూ.5800 వరకు విక్ర యిస్తున్నట్లు చెప్పారు. ముగ్గు రిపై కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శాంతినగర్ గందేవార్ తోట లో ఘనంగా శారదా దేవి నిమజ్జనోత్సవం



**ఆదిలాబాద్ టౌన్ , అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**
శారదా దేవీ నవరాత్రుల సంద ర్భంగా ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్ గందేవార్ తోట శ్రీ శాంతి స్వరూపుని శారాదాదేవి మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శారదాదేవి మండపంలో కాలనీ వాసులు శనివారం ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంతరం దేవి విగ్రహాన్ని డిజే చప్పుల్లా నడుమ పిల్లలు, మహిళలు సంతోషంతో నృత్యం చేస్తూ ఘనంగా నిమజ్జన ఊరేగింపు శోభయాత్ర ను నిర్వహించారు. ఆ అమ్మ వారి కృప కటాక్షలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండి, ప్రజలంతా ఆనందమైన జీవనాన్ని గడపాలని కోరుకున్నట్లు కాలనీ మహిళలు శారదా దేవిని ప్రార్థించారు . ఈ కార్యక్రమం లో స్థానిక కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# పంటలు దెబ్బతిన్న రైతులకు యాసంగిలో సబ్సిడీ విత్తనాలు





### గత వర్షాకాలంలో పంటలు నష్ట పోయిన వివరాల నివేదికను సకాలంలో సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**

పంటలు దెబ్బతిన్న రైతులకు రానున్న యాసంగి కాలానికి గాను సరిపడా విత్తనాలను జాతియ ఆహార భద్రత పథకం ద్వారా అధిక సబ్సిడీ ద్వారా అందించాలని ఆదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా సూచిం చారు. జిల్లాలోని వ్యవసాయ అధికారుల ద్వారా నష్టపోయిన రైతుల యొక్క పూర్తి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని వ్యవ సాయ శాఖకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు నష్టానికి సంబంధించిన కారణాల గురిం చి శాస్త్రవేత్తలు నివేదిక సమ ర్పించాలని ఆదేశాలు జారీ చే శారు. అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న జైనథ్ మండలంలోని సాంగ్వి, పెండల్ వాడ గ్రామాల కు చెందిన రైతుల సోయాబీన్, పత్తి పంట క్షేత్రాలను జిల్లా కలె క్టర్ రాజర్షి షా శనివారం సంద ర్శించారు. ఇందులో భాగంగా కోతకు ముందే పంట చేనులో ఉండగానే మొక్కలపై మొల కె త్తిన సోయాబీన్ క్షేత్రా లను, ప త్తిలో కాయ కుళ్ళు ఉన్న క్షేత్రా లను కలెక్టర్ పరిశీలించారు. ఇ టువంటి పరిస్థితులలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతు ల గురించి రైతులందరికీ వ్యవ సాయ శాఖ శాస్త్రవేత్తల ద్వా రా మరో మారు తెలియజేసి అ వగాహన కల్పించాలని సూ చించారు. పంట దెబ్బతిన్న రై తులకు రానున్న యాసంగి కా లానికి గాని సరిపడా విత్తనాల ను జాతీయ ఆహార భద్రత ప థకం ద్వారా అధిక సబ్సిడీ ద్వారా అందించాలని వ్యవ సా య శాఖకు సూచించారు. జి ల్లాలోకి వ్యవసాయ అధికారు ల ద్వారా నష్టపోయిన రైతుల యొక్క పూర్తి వివరాలను సేక రించి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు నష్టా నికిసంబంధించిన కారణాల గు రించి శాస్త్రవేత్తలు నివేదిక స మర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్య వసాయ శాఖ అధికారులను ఇటువంటి పరిస్థితులలో రైతు లు తీసుకోవలసిన జాగ్రత్తల పై న ఇంకా విస్పష్టంగా రైతానికి అవగాహన కల్పించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు జి ల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, ఆదిలాబాద్ వ్యవసా య పరిశోధన స్థానం హెడ్ శ్రీధ ర్ చౌహాన్, శాస్త్రవేత్తలు రాజ శేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శివ కుమార్, వ్యవ సాయ అధికారి పూజ, వ్యవ సాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# జోడేఘాట్ లో జరిగే కొమురం భీమ్ వర్ధంతిని విజయవంతం చేయండి

### తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్

### కొమురం భీం వర్ధంతి వాల్ పోస్టర్లు విడుదల

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**



జల్, జంగల్, జమీన్ పోరాట యోధుడు అమరజీవి కోము రం భీమ్ 85 వర్ధంతిని ప్రతీ ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ పిలు పు నిచ్చారు. కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆదిలాబాద్ పట్టణం లోని కొమురం భీం కాలనీలో కొమురం భీం మనవడు కుంర సోనేరావు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ కొమ రం భీం వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నాడు జల్, జంగల్, జమీన్ కోసం, స్వేచ్ఛా సమాన్వత్వం కోసం, మా ఊళ్లో మా రాజ్యం కోసం నిరంతరం పోరాడి అమరత్వం పొందిన ఆదివాసుల ఆరాధ్యు డు కుమురం భీం 85 వ వర్ధం తి పురస్కరించుకొని కొమురం భీం కాలనీలో పోస్టర్లు ఆవిష్క రించి తుడుం దెబ్బ రాష్ట్ర అ ధ్యక్షులు గోడం గణేష్ కి వేట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలాబాద్ కి, మహిళా సం ఘం అధ్యక్షురాలు గోడం రేణు కకి, ఉపాధ్యక్షురాలు ఉయిక ఇంద్రకి కుంర సోనేరావు ఆ హ్వాన పత్రిక అందించారు. కొమురం భీం వర్ధంతి జోడే ఘాట్ కు వచ్చి నివాళు



లర్పిం చి ఈ కార్యక్రమంలో భాగస్వా మి కావాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో కొమురం భీమ్ వ ర్ధంతి నిర్వాణ కమిటీ సభ్యు లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### అధికార కాంగ్రెస్ ను వీడి ప్రతి పక్ష బీఆర్ఎస్ లో చేరిక

### గులాబీ కండువా కప్పి ఆహ్వా నించిన ఎమ్మెల్యే అనిల్ జాద వ్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)**

ప్రజల చూపు అంతా బిఆర్ ఎస్ పార్టీ వైపు ఉందని, రాను న్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు మట్టి కలిగించేందుకు సిద్ధం గా ఉన్నారని బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ అన్నా రు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని వడ్డాడి గ్రామా నికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతగంటి నాగేష్ రెడ్డి, సయ్యద్ నయీం, అంజాద్, మహేందర్, సల్మాన్, స్వామి, ప్రవీణ్, లింగన్న, గం గన్న లు అధికార పార్టీని వీడి ప్రతిపక్ష బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా చేరి నవారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయఢంకా మోగించ నుందని, రానున్నది కూడా కేసీ ఆర్ ప్రభుత్వమే అనిల్ జాదవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీలో చేరామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటానని, కష్టం వస్తే ఇంటి పెద్దగా అండగా నిలుస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు భూమన్న, శ్రీని వాస్, అనీష్, లక్ష్మణ్, రాజు, ఫైమీర్, ప్రకాష్ తదితరులు ఉ న్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర... జైపూర్‌లో భక్తుల ఉత్సాహం ఉప్పొంగింది



**జైపూర్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర శనివారం ఘనంగా జరిగింది. భక్తి, ఆనంద, ఉత్సాహాలతో నిండిన ఈ శోభాయాత్ర పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. గత పది రోజులుగా భక్తులు వివిధ రూపాల్లో దుర్గామాతను అలంకరించి ప్రత్యేక పూజలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆ ఉత్సవాల ముగింపుగా నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు.ఎస్టీ కాలనీ నుంచి ప్రారంభమైన ఊరేగింపు, మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి దుర్గామాత నామస్మరణలతో మారుమ్రోగింది. మహిళలు ముత్యాల హారతులు, కోలాటాలు ఆడి పండుగ వాతావరణాన్ని అలరించారు. యువకులు డీజే సౌండ్‌తో జై జై దుర్గామాత నినాదాలతో ఊరేగింపును ఉత్సాహభరితంగా మలిచారు. పట్టణంలోని ప్రతి వీధి పూలతో, దీపాలతో అలంకరిం చబడింది. భక్తులందరూ అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు అమ్మవారి చరిత్ర, శక్తి వైభవాన్ని స్మరించారు.

# కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



**దండేపల్లి,అక్టోబర్4( ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్, బీ.ఆర్.స్ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. శనివారం మండలం నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు తీసుకవచ్చిన 42 శాతం రిజర్వేషన్లు ను బీజేపీ పార్టీ స్వాగతిస్తుంది కానీ కాంగ్రెస్ పార్టీ దగ్గరి వ్యక్తులు కోర్ట్ లో కేసులు వేసి ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు నిర్వహించే లాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేయకుండా, రైతు భరోసా అందించకుండా మరియు యూరియా సకాలంలో అందించకుండా రైతులను మోసం చేసిందని అని అన్నారు. పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు 2500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. అదే విధంగా గత బిఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి గ్రామాల అభివృద్ధి చేయకుండా వదిలేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బిఆరెస్, కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. మరొక వైపు నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్ని స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ పార్టీకి ఓటు వేసేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన విధంగానే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బందెల రవి గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్,తమ్మిడి శ్రీనివాస్, గుండా ప్రభాకర్, బెడద సురేష్, గోపతి రాజయ్య, కొండ నరేష్, బోడకుంటి వెంకటేష్, గాదె శ్రీనివాస్, పత్తిపాక సంతోష్, ముత్తె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి ఊరేగింపు



**దండేపల్లి, అక్టోబర్ 4(ప్రజాజ్యోతి)**

మండలంలోని చింతపల్లి గ్రామంలో శరన్నవరాత్రులు సందర్భంగా తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న దుర్గాదేవిని ఊరేగింపు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యువతులు నృత్యాలు చేశారు. మహిళలు మంగళహారతులలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేను మీకు తెలుసా!నూతన రిపోర్టర్ ..అంటూ ఆపై

**ఆసిఫాబాద్, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**



రానురాను జర్నలిజానికి కొందరు మచ్చ తెచ్చే పనుల్లో నిమగ్నమయ్యారని తెలుస్తుంది. ఈరోజుల్లో అందరూ ప్రెస్ ప్రెస్ ప్రెస్ అయిపోతున్నట్లు అయ్యాకా అందరి తలకాయలకు కొబ్బరికాయలను దేవుడి విగ్రహాల ముందు బాధినట్లు ఐడిలు పట్టుకుని జనాల పైకి, ఉద్యోగుల పైకి బాదుతూ నరకాన్ని చూపిస్తున్నారని బాధితులు బయటకు రావడానికి ముందుకు వస్తున్నారు. ఎవరనే కోణంలో సైతం పడ్డట్లు వినికిడి. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన కొందరు నూతనంగా రిపోర్టర్ అంటూ పలువురిని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. తమను తాము రిపోర్టర్ అందరూ అనుకునే విధంగా సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ గ్రూప్ క్రియేట్ చేసుకుని విపరీతంగా లేనిపోనివి అతికిస్తూ కొందరిని భయపెడుతున్నారని బాధితులు వాపోతున్నారు. ఇలాంటి వారి నిజమైన వారికి మచ్చ వచ్చేలా ఉందని పాత్రికేయులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వారిని నేరుగా ప్రజలే తగిన ఆధారాలతో పట్టుకుని చిత్రీకరణ చేయాలని ప్రజలు తమలో తాము చర్చించుకుంటున్నారు. అయితే ఇదిలావుండగా నూతనంగా వచ్చిన వారు సీనియర్ల వార్తలను కాపీ చేస్తూ ఒక యాప్ డౌన్లోడ్ చేసుకుని అందులో సెర్చ్ అంటే నోటితో పలికి నట్లు దోపిడీ దొంగల బీభత్సం అంటే కిందా దాని వివరాలు ఇస్తుంది.. దాన్ని కాపీ చేస్తూ అదే వార్త తాము రాస్తున్నాట్లు తెల్లారి క్రియేట్ చేసిన గ్రూప్ లలో ఇరువురికి షేర్ చేస్తున్నట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు





## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ)లో, బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను డి.సి.పి. ఎ.భాస్కర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచ తప్పకుండా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి అయి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రెవెన్యూ అధికారుల పనితీరుపై ప్రజల అసంతృప్తి

**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 ప్రజా జ్యోతి**




ప్రజల పనులను పక్కనపెట్టి అవినీతి అక్రమా పనుల కోసం అధికారులు పనిచేస్తూన్నారా అన్న సందేహం కలగక మానదు అంటున్న స్థానిక ప్రజలు కొమరం భీం జిల్లాలో పనిచేస్తున్న కొంత రెవెన్యూ అధికారుల పనితీరుపై స్థానిక ప్రజల అసంతృప్తి సాధారణ ప్రజలు తమ స్థానిక సమస్యల పైన రెవెన్యూ కార్యాలకు వచ్చేసిన ప్రజల వద్ద అధికారులు రాజకీయ నాయకుల విధంగా ఉత్తుత్త హామీలతో ప్రజలను మభ్యపెడుతూ స్థానిక పేద ప్రజల పనులను పక్కన పెడుతూ అవినీతి అక్రమ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు అంటున్నా స్థానిక ప్రధానికం ఇప్పటికైనా జిల్లాలోని రెవెన్యూ అధికారుల తీరు మార్చుకొని ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆలస్యం లేకుండా పక్షపాతం లేకుండా ప్రజాసేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానిక ప్రజానీకం రాష్ట్రంలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల పనితీరుపై ప్రత్యేక నిఘా వ్యవస్థ లో ప్రజాసేవకై ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానిక ప్రజలు కింది స్థాయి నుండి జిల్లా పై స్థాయి అధికారుల వరకు రెవెన్యూ వ్యవస్థ ప్రజల కోసమే కాకుండా ప్రత్యేకంగా అవినీతిపరుల కోసం పనిచేస్తుందా అన్న సందేహం కలగక మానట్లేదు అంటున్న స్థానిక ప్రజలు అధికారుల్లో మార్పు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని కోరిన స్థానికులు

# దాడి చేసి చంపుతామని బెదిరించిన ఏడుగురు అరెస్టు

**కాసిపేట అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)**

దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ సబ్ స్టేషన్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఎదురుగా ఉన్న వైన్ షాప్ వద్ద దేవాపూర్ అచ్యుత్ రావ్ గూడెం కు చెందిన గోడం రాంచందర్ ను బీరు బాటిల్ తో కొట్టి చంపుతామని బెదిరించి భయపెట్టిన సంఘటన కు సంబంధించిన ఏడుగురు వ్యక్తులను శనివారం అరెస్ట్ చేసినట్లు దేవాపూర్ ఎస్ ఐ గంగారాం తెలిపారు శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో కొండాపూర్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైన్ షాప్ వద్ద ఈ సంఘటన జరిగింది గోడం రాంచందర్ వైన్ షాప్ ఎదురుగా నిలబడి ఉండగా దేవాపూర్ గ్రామానికి చెందిన బోర్లకుంట ప్రణయ్ జంగు అనే వ్యక్తులు డబ్బుల విషయంలో గొడవ పడుతుండటంతో గొడవను ఆపేందుకు ప్రయత్నించిన రాంచందర్ పై బోర్లకుంట ప్రణయ్, రాంటెంకీ చంద్రయ్య, చునార్కర్ రాజేష్, కోమటి చేను గ్రామానికి చెందిన జాడి కిరణ్, దుర్గం శేఖర్, బోర్లకుంట ప్రవీణ్ జాడి సాగర్ అనే వ్యక్తులు దాడి చేసి రాంచందర్ ను ఇష్టానుసారం తిట్టి చేతులతో కాళ్లతో తన్ని బీరు బాటిల్ తో కొట్టి చంపుతామని బెదిరించారని బాధిత వ్యక్తి గోడం రాంచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవాపూర్ ఎస్.ఐ.




గంగారాం కేసు నమోదు చేసి శనివారం 07 గురు నిందితులను అరెస్టు చేశారు బోర్లకుంట ప్రణయ్ పై గతంలో కూడా నేర చరిత్ర కలిగి ఉండడంతో రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యక్తుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దేవాపూర్ ఎస్సై గంగారాం హెచ్చరించారు.

# సంఘటితమే బీసీల రాజ్యాధికారం

**బిసి సంఘాలుగా వేరైనా నినాదం ఒక్కటే**

**బీసీ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు**

**మంచిర్యాల ,4,అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

సంఘటితమే బీసీల రాజ్యాధికారమని, బిసి సంఘాలుగా వేరైనా నినాదం ఒక్కటే అని, మన ఓట్లు మనకే అని, పూలే ఆశయస్ఫూర్తిని చాటుతాఆమని, అగ్రవర్ణ విభజన తత్వానికి తావివ్వద్దని, ఏకో ముఖంగా నాయకత్వాన్ని చాటాలని బీసీ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు పిలుపు నిచ్చారు . శనివారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుచిత్ర ఫంక్షన్ హాల్ లో అలై బలై జరిగింది. మంచిర్యాలలో బీసీల రాజ్యాధికార దిశగా నడిపిస్తుందని, బీసీ కుల సంఘాలుగా వేరైనా నినాదం ఒక్కటే ఉండాలని, రాబోయే ఎన్నికల్లో మన ఓట్లు మనకే వేసుకోవాలని, బీసీల అభ్యున్నతి కోసం పాటుపడ్డ పూలే ఆశయ స్ఫూర్తిని చాటాల్సిన అవసరం ఉందని అగ్రవర్ణ విభజన తత్వాని కి తావివ్వద్దన్నారు . వారి వద్ద బానిసత్వాన్ని విడనాడాలని విభజన రాజకీయాల్లో అగ్రవర్ణాల కుట్ర కుతంత్రాలు బీసీలు గమనించాల్సిన అవసరం ఉందని , ఏకో ముఖంగా చురుకుగా బీసీలు నాయకత్వాన్ని చాటాల్సిన అవసరం ఉందని మంచిర్యాలలో బీసీ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వక్తలు పాల్గొని తమ



అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సంగటి తత్వమే బీసీలకు శ్రీరామరక్షని గమనంలోకి తీసుకోవాలని సూచన చేశారు. బలమైన సర్పం బలహీన చీమల చేత చంపబడినట్టు అగ్రవర్ణాల బలతత్వాన్ని పెత్తందారి పోకడలను కూకటి వేళ్లతో పెకిలించాలంటే బీసీల ఐక్యత కార్యసాధనకు కొండంతా అండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నరేడ్ల శ్రీనివాసు ను అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ తుంగల సత్యనారాయణ, బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదల శ్రీనివాసులు, బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు సంధ్యారాణి, గాజుల ముఖేష్ గౌడ్, నీలి శ్రీనివాస్, బేరా సత్యనారాయణ, చుంచు రవి కిరణ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండవరపు జగన్, బీసీ నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత ప్రతిమల శోభాయాత్ర

**పట్టణంలో ప్రధాన వీధుల గుండా సాగుతున్న శోభాయాత్ర**



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):**

పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో అమ్మవార్ల ప్రతిమలను భక్తులు నిమజ్జనానికి తరలించారు. సెప్టెంబర్ 22 నుంచి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. గత పన్నెండు రోజులపాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న దేవీమాత శనివారం నిమజ్జనానికి తరలివెళ్లాయి. ఏటికేడు అమ్మవారి మండపాలు పెరుగుతూ ఉండడంతో పాటు వేడుకల్లో అంతకంతకు సెట్టింగ్‌లతో పూజలు నిర్వహించారు. అమ్మవారిని తరలించడానికి ముందు వివిధ రూపాల్లో అమ్మవారికి కట్టిన చీరలను వేలం వేశారు. అమ్మవారు రోజుకొక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. భక్తులు కుంకుమపూజలు, అర్చనలు, గోపజలు, అక్షరాభ్యాసాలు, హోమాలు, అన్నదానములు నిర్వహించారు. దేవీమాత మండలిలో రకరకాల ప్రసాదాలను నైవేద్యం సమర్పించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల అమ్మవారి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేవీమాత శోభయాత్ర జరిగిన దారిపొడవున భక్తులు మంగళహారతులను, కొబ్బరి కాయలను, నైవేద్యాలను సమర్పించుకున్నారు. అమ్మవారి ముందు భవాని భక్తులు, సాధరణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు. బాణ సంచాలను కల్చుతు, ర్యాలీగా అమ్మవారికి స్వాగతం పలికారు. దేవీమాత మండళ్ల నిర్వాహకులు అమ్మవారికి ప్రసాదం దారిపొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై భోలో జగదంబే, దేవీమాతకు జై.. జైజై మాత.. అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. అర్ధరాత్రి వరకు సాగిన ఊరేగింపు..అనంతరం విగ్రహాలను గంగమ్మ ఒడికి తరలించారు.

## మెడికల్ లో వీర్ధండి నుండి ఓకే కుటుంబం నుండి ఇద్దరు

**– వృత్తిరీత్యా తండ్రి ఆర్ ఎం పి**

**కౌటాల అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)**




కౌటాల మండలం విర్దండి గ్రామానికి చెందిన నక్క శ్రావణ్, రక్షిత్ లు ప్రతిష్టాత్మకమైన ఎంబీబీఎస్, బి డి ఎస్ కోర్సులలో సీటు సాధించి గ్రామాని, మండల ప్రాంతానికే గర్వకారణంగా నిలిచారు. తల్లిదండ్రులు నక్క భిక్షపతి %-% నిక్కిత లకు ముగ్గురు కుమారులు. శ్రావణ్,రక్షిత్ లు చిన్ననాటి నుంచే కష్టపడి చదువులో ప్రతిభ చూపించారు. తమ మూడో సంతానం ఆయిన బబ్లూ ప్రస్తుతం జవహర్ నవోదయ విద్యాలయంలో పదవ తరగతి అభ్యసిస్తున్నాడు. తమ చదువులో చూపిన అంకితభావంతో %చీఆజుం% పరీక్షల్లో అద్భుత విజయం సాధించిన శ్రావణ్ మహవీర్ మెడికల్ కాలేజ్ వికారాబాద్ లో, రక్షిత్ కు కామినేని మెడికల్ కాలేజ్ నల్గొండ లో బి డి ఎస్ లో సీటు సాధించారు. వైద్యులుగా మారి పేద ప్రజలకు సేవ చేయడం తమ జీవిత లక్ష్యం అని ఇద్దరన్న దమ్ములు పేర్కొన్నారు. ఈ విజయంతో తల్లిదండ్రులు, బంధు వులు మాత్రమే కాకుండా విర్దండి గ్రామస్తులు ఆనందో త్సాహాల్లో మునిగిపోయారు. మా ప్రాంతం నుంచి ఉన్నత విద్యలో రాణించి వైద్య రంగంలో అడుగు పెడుతుండటం గొప్ప విషయం అని స్థానిక ప్రజలు, పెద్దలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల్లో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ**

**మంచిర్యాల ,4,అక్టోబర్ (ప్రజాజ్యోతి )**



ఎన్నికల్లో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని , ఇచ్చిన హామీలు మరిచి ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరుతో మరొకసారి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , నెన్నల మండలం ఎన్నికల ఇన్చార్జి పట్టి వెంకట కృష్ణ అన్నారు. బిజెపి మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశానుసారం , పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ సూచన మేరకు శనివారం నెన్నల మండలంలో మండల అధ్యక్షులు అంగలి శేఖర్ అధ్యక్షతన ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారు . అనంతరం బిజెపి జడ్పిటిసి ,ఎంపిటిసి , సర్పంచ్ లుగా పోటీ చేసే అభ్యర్థుల వివరాలు సేకరించి స్థానిక నాయకులతో కలిసి నెన్నల్ మండల కేంద్రంలో వ్యాపారస్తులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెన్నల మండలం ఎన్నికల ఇన్చార్జి పట్టి వెంకట కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ 42 శాతం రిజర్వేషన్ స్వాగతిస్తూ ఈరోజు ఎన్నికలకు సిద్ధమైందని గుర్తు చేశారు. నిన్నెల మండలంలో జడ్పిటిసి ,ఎంపిటిసి , మరియు సర్పంచ్ పూర్తిస్థాయిలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉదయ శ్రీ , సీనియర్ నాయకులు శైలేందర్ తదితరులు పాల్గొన్నారు .

## మందమర్రిలో ఖాదీ మేళా ..



**మందమర్రి, అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):**
మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా శనివారం వావిలాల ఖాదీ మేళా ఏర్పాటు చేసారు. ఖాదీ మేళా ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిలుగా ఎస్.ఓ.టు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు హాజరై రిబ్బన్ కట్ చేసి ఖాదీ మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ ప్రసాద్ మాట్లాడుతు దీపావళి పండుగ సందర్భంగా ఖాదీ మేళా ప్రారంభించినట్లు శనివారం వచ్చే శనివారం వరకు వారం రోజుల పాటు ఉంటుందని అన్నారు. సింగరేణి ఉద్యోగస్తులకు 20,000 రూపాయల వరకు ఖాదీ వస్త్రములు క్రెడిట్ అందిస్తున్నట్లు ఐదు వాయిదాల ద్వారా జీతం నుండి చెల్లించే సదుపాయం ఉందని తెలియజేశారు. 30 శాతం 20 శాతం డిస్కౌంట్ లభిస్తుందని ఈ ఖాదీ మేళాలో అన్ని రకముల ఖాదీ వస్త్రములు, టవల్స్, చెద్దర్లు, కలంకారి, బెడ్ షీట్లు, లుంగీలు, స్టార్ కార్పెట్స్, సమ్మర్ కూల్ మసలీన్ ఖాదీ, సిల్కు షర్టింగ్, టస్సర్, పాలిస్టర్ ఖాదీ మరియు గ్రామోద్యోగ వస్తువులు స్వచ్ఛమైన తేనే, కుటీర్ సోప్స్, అగరవత్తులు, జీవశక్తి టానిక్, స్టేవియా పౌడర్ మగర్ తగ్గుటకు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి నాయకులు, క్లబ్ సెక్రెటరీ బానయ్య, ఆర్.చంద్రమౌళి వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతి స్థాన్ మేనేజర్, కె.సంపత్ ఇంచార్జ్, కే సురేందర్ రెడ్డి సహవాక్, ఈ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



**వాంకిడి, అక్టోబర్04( ప్రజా జ్యోతి )**
వాంకిడి మండలం జముందరి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ బందారే దివాకర్ (కాంగ్రెస్) చౌహాన్ గూడ బీజేపీ మాజీ ఉప సర్పంచ్ దుర్వ లక్ష్మణ్ దొడ్డిగూడ గ్రామ కారోబార్ వాడై ఉమేష్ వాంకిడి మండల నాయకులతో జరిగిన స్థానిక సంస్థల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవ చేయడానికి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ఆమె అన్నారు.చేరిన నాయకులందరికీ పార్టీలో సరైన గౌరవం, గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి గారు, వాంకిడి బీఆర్ఎస్ మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లుకు బిల్లు రాలేదా.. ఇలా చేస్తే వెంటనే పరిష్కారం



**తెలంగాణ :** రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సదుద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టింది. ఇదిలా ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించే అధికారులు.. బిల్లుల చెల్లింపు విషయంలో లంచం డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ సమస్యను నివారించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌ని అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు 18005995991 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే.. సమస్య వెంటనే పరిష్కారం అవుతుందని, బిల్లులను విడుదల చేస్తారని అధికారులు తెలిపారు.

## ఆమెరికా గన్ కల్చర్‌కు హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి బలి

**హైదరాబాద్ :** ఆమెరికాలో పెరిగిపోతున్న గన్ కల్చర్ మరో అమాయకుడిని బలి తీసుకుంది. డల్లాస్‌లో నగరంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీ నగర్ పరిధిలోని బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అయితే నేటి తెల్లవారుజామున దుండగుడి కాల్పుల్లో అతను కన్నుమూశాడు. కాల్పులకు పాల్పడింది ఓ నల్ల జాతీయుడని సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం స్పందించాల్సి ఉంది.

## రేవంత్ రెడ్డి పక్కా దొంగనే.. నిప్పులు చెరిగిన హైడ్రా బాధితులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు హైడ్రా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. అర్ధరాత్రి వేళ బస్తీలపై హైడ్రా బుల్డోజర్లు విరుచుకు పడుతున్నాయి. నిరుపేదల గుడిసెలను, రేకుల ఇండ్లను నేలమట్టం చేస్తూ.. వారి కడుపును కొడుతున్నారు హైడ్రా అధికారులు. మొన్న బతుకమ్మ పండుగ మొదటి రోజే గాజుల రామారంలో కూల్చివేతలు చేపట్టి పేదలకు నిలువ నీడ లేకుండా చేసిన హైడ్రా సిబ్బంది.. నేడు దసరా పండుగ తెల్లారే కొండాపూర్‌లో నిరుపేదలకు చెందిన పలు నిర్మాణాలను తొలగించారు.కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునే బుల్డోజర్లు, ప్రొక్లైన ర్లతో వచ్చిన అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా అధికారులపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి దొంగ కాబట్టే చీకట్ల వచ్చి ఇండ్లు కూలగొట్టిండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములు కాంగ్రెస్ ప్రభుత్వమే లాక్కుంటుంది. రేవంత్ రెడ్డి పక్కా దొంగ కాబట్టే.. తెల్లవారుజామున 4 గంటలకు మా ఇండ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపించాడని ధ్వజమెత్తారు.చివరకు రేవంత్ రెడ్డి మెడలో చెప్పుల దండలు వేస్తాము అని మహిళలు మండిపడ్డారు. ఈ భూమి అప్పట్లో ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకుంటే ఇందిరా గాంధీ ఇచ్చింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడు అని మహిళలు కన్నీరు పెట్టుకున్నారు.

## సంగెం సూర్యారావు ను శాలువకప్పి సన్మానించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు



మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన "బీసీ అలై బలై" కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరు అయిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి " సంగెం సూర్యారావు" ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా శాలువకప్పి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ఇం చార్జి "మహేష్ వర్మ, జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్ కుమార్, పడాల శివతేజ, సీపతి సాయికుమార్, సోషల్ మీడియా ఇంచార్జి ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను సత్కరించిన జిఎం రాధాకృష్ణ..



**మందమర్రి , అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):**
మందమర్రి ఏరియాలోని కెకె ఓ.సీ.పీలో ఉత్పత్తి, మెయింటెనెన్స్ విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను జిఎం రాధాకృష్ణ సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు ఓ.బీ మరియు బొగ్గును డిపార్టుమెంటల్ యంత్రల ద్వారా ఉద్యోగులు ఉత్పత్తి చేయడం అభినందనీయము అని పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపుతో పాటు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె.రామరాజు, ప్రాజెక్ట్ ఇంజ నీర్ వెంకట వంశీధర్, సి.ఎం.ఓ.ఏ.ఐ మందమర్రి ప్రెసిడెంట్ రమేష్, ఏ.ఐ.టి.యు.సి పిట్ సెక్రటరీ ఎం.కుమారస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా బులయి సంబరాలు....

**వాంకిడి, అక్టోబర్04( ప్రజా జ్యోతి )**



వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్, బుద్ధ నగర్ లో దేవి శరణాతుల భాగంగాబులయి సంబరాలు దసరా సంద ర్భంగా దసరా మొదటి నుంచి ఆడపడుచులు నృత్యాలు చేస్తూ వివిధ పాటలతో ఆనందంగా, ఉత్సాహంగా, సంబరాలు జరుపుకున్నారు, దసరా మొదటి రోజు నుండి 7 తారీఖు వరకు ఘనంగా నిర్వహించుకుంటారు.